SAGAR BOREWELLS Welcomes
Fesitve Season...
Pro. M.Rameshbabu
Ph: 7981075683, 9652246869
Mangalagiri

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

Ph: 0866-2452129, Vijayawada

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి(Amaravati) సంపుటి(Vol):6 సంచిక(Issue):52 పేజీలు(Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం 13-ఆదివారం 19, డిసెంబర్ 2021

అమర వీరులకు రాజధాని వార్తలు ఘన నివాళి

ఏపీలో ఒమిక్రాన్ కేసు

◆ ఐసోలేషన్‌లో 30 మంది



విశాఖపట్నం: ఒమిక్రాన్ ఏపీలోనూ ప్రవేశించింది. బెంగుళూరులో తొలుత గుర్తించిన ఒమిక్రాన్ కేసు తరువాత ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్రకు వ్యాపించిన విషయం తెలిసిందే. మహారాష్ట్రలో ఒమిక్రాన్ కేసుల సంఖ్య అత్యధికంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో తొలి ఒమిక్రాన్ వేరియంట్ కేసు విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలం వీరనారాయణం గ్రామంలో ఈ కేసు నమోదైనట్లు ఏపీ వైద్యారోగ్యశాఖ ధ్రువీకరించింది. ఐర్లాండ్ నుంచి ముంబయి వచ్చిన 34 ఏళ్ల యువకుడికి మొదట ముంబయిలో కోవిడ్ పరీక్ష చేయగా, ఫలితం నెగటివ్ వచ్చింది. దాంతో, ఆయన ముంబయి నుంచి విమానంలో విశాఖపట్నం చేరుకున్నారు. విశాఖపట్నం విమానాశ్రయంలో మళ్లీ నమూనాలు ఇచ్చి స్వగ్రామానికి వెళ్లారు. అయితే గ్రామంలో కూడా ఆయన నమూనాలు సేకరించి విజయనగరంలో పరీక్ష చేయించారు. ఈ పరీక్షల్లో ఆయనకు కోవిడ్ పాజిటివ్ అని తేలింది. ఆ తర్వాత అతడి నమూనాలను హైదరాబాద్ పంపి పరీక్ష చేయించగా, అది ఒమిక్రాన్ వేరియంట్ అని నిర్ధరణ అయ్యింది. ప్రస్తుతం విశాఖపట్నంలో ఐసోలేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షల అనంతరం ఆదివారం ఆయనకు ఒమిక్రాన్ పాజిటివ్ అని రిపోర్టు వచ్చింది. ప్రస్తుతం బాధితుడు విశాఖపట్నం మధురవాడ ప్రాంతంలో ఉండటంతో.. ఆయనను, ఆయనతో పాటు మరో 30 మందిని ఐసోలేషన్‌లో ఉంచి వైద్యం అందిస్తున్నారు. ప్రజలు అందరూ మాస్కులు ధరించాలని వైద్యాధికారులు తెలిపారు.

● **ఒమిక్రాన్ జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు**

ఒమిక్రాన్ వేరియంట్ విస్తరిస్తున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాము ఇప్పటికే విడుదల చేసిన గైడ్ లైన్స్ పాటించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొత్త వేరియంట్‌పై కేంద్రం ఎయిర్ పోర్టులకు గైడ్ లైన్స్ కూడా విడుదల చేసింది. ఒమిక్రాన్ ప్రభావం ఉన్న దేశాల నుంచి వచ్చినవారికి,వ్యాక్సిన్‌తో సంబంధం లేకుండా విమానాశ్రయాల్లో టెస్టింగ్ తప్పనిసరి అని కేంద్రం ప్రకటించింది. ఈ పరీక్షల్లో పాజిటివ్ వస్తే, బాధితులను ఎయిర్ పోర్టు నుంచే నేరుగా క్వారంటైన్‌కు తరలించాలని స్పష్టం చేసింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేసి, నెగిటివ్ వస్తేనే ఎయిర్ పోర్టు నుంచి బయటకు వెళ్లడానికి అనుమతించాలని ఆదేశించింది. ఆర్టీపీసీఆర్‌లో పాజిటివ్ వచ్చిన వ్యక్తుల శాంపిల్స్ సేకరించి జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పంపాలని కేంద్రం సూచించింది.

మిగతా 2లో

వి.ఐ.టి.-ఏ.పి లో ఎథీనా అంతర్జాతీయ సదస్సు



డా. లజ్జంతి నాయుడు, అసిస్టెంట్ డైరెక్టర్-స్ట్రాటజీ, ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటీ, ఆంధ్ర ప్రభుత్వం. వివిటి వ్యవస్థాపకుడు, ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ సమక్షంలో ఖుసజుచీహా-2021ని ప్రారంభించారు

3లో

విద్యార్థుల నుంచి పెద్ద నేతలేరీ?

'అన్యాయాన్ని ప్రశ్నించడంలో విద్యార్థులే ఎల్లప్పుడూ ముందుంటారు. అయినా కొన్ని దశాబ్దాలుగా విద్యార్థి సమాజం నుంచి పెద్ద నాయకులెవరూ రాలేదు. యువత సామాజికంగా, రాజకీయంగా చైతన్యవంతంగా ఉంటే ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడతారు.' - నీతీశ్ ఎన్నీ రమణ.

'Rajadhani Vartlu' pleased to bringout a message oriented 2022 calendar on the occasion of 75th year of Independence. Each page will have freedom fighter's Information.
For advt's call 9440662699

Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu
Call us: 9440662699

మాస్కు లేకుండా షాపుల్లోకి అనుమతిస్తే 20 వేలు జరిమానా

రాజధాని వార్తలు, డెస్క్: కరోనా వైరస్ కొత్త వేరియంట్ ఒమిక్రాన్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రవేశించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం, ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు నోరు, ముక్కు పూర్తిగా మూసి ఉండేలా మాస్క్ పెట్టుకోవాలని స్పష్టం చేసింది. మాస్క్ ధరించని వారికి రూ. 100 జరిమానా విధించడాన్ని అమలులోకి తీసుకువచ్చింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్‌కుమార్ సింఘాల్ ఉత్తర్వులు జారీ చేసారు. మార్గదర్శకాల అమలు పర్యవేక్షించాల్సిందిగా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్‌లను ఆదేశించారు. ప్రభుత్వం తాజాగా జారీ చేసిన మార్గదర్శకాల్లో మాస్క్ ధరించని వ్యక్తులను దుకాణాలు, ఇతర వ్యాపార సముదాయాల్లోకి అనుమతిస్తే పరిస్థితుల తీవ్రతను బట్టి యజమాన్యాలకు రూ. 10-20 వేలు జరిమానా విధించాలని స్పష్టం చేసింది. దీంతో పాటుగా.. కరోనా నియంత్రణ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వ్యాపార సముదాయాలు, మార్కెట్‌లు, ఇతర దుకాణాలను 1-2 రోజుల పాటు మూసివేతకు ఆదేశాలు ఇచ్చింది. నిబంధనల ఉల్లంఘనలపై వాట్సప్ ద్వారా 8010968295 నంబర్‌కు ప్రజలు ఫిర్యాదులు చేయడానికి అవకాశం కల్పించింది.

పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఇతర సామాజిక కార్యక్రమాల్లో 500లకు మించి ప్రజలు పాల్గొనడానికి వీలు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాటిల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు మాస్క్ ధారణ, భౌతిక దూరం వంటి ఇతర నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిందే నని ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో తేల్చి చెప్పింది. ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘనలు జరిగితే విపత్తు నిర్వహణ చట్టం-2005, ఐపీసీ సెక్షన్ 188 ప్రకారం కేసులు నమోదులు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏపీ ప్రభుత్వం ఈ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాల్సిందేనని జిల్లాల యాంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. వీటిని తక్షణమే అమల్లోకి తెస్తూ ఉత్తర్వుల్లో స్పష్టత ఇచ్చింది. వీటి అమలు బాధ్యతను జిల్లా అధికార యంత్రాంగానికి ఇచ్చింది.

COVID HELPLINE
104

మేధావుల కోసం 'జెమ్స్'



జెమ్స్ విద్యార్థి గీసిన ఛాయా చిత్రం

నేటి విద్యార్థులను రేపటి మేధావులుగా తీర్చిదిద్దే విద్యాలయం 'జెమ్స్'. ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి ఎదురుగా 4.5 ఎకరాల విస్తీర్ణంలో 2011లో ఆహ్లాదకరమైన పచ్చని పరిసరాల్లో...ఈ స్కూలును ఏర్పాటు చేశారు. సీబీఎస్ఈ గుర్తింపు(130492) పొందిన ఈ విద్యాసంస్థ విలువలతో కూడిన అంతర్జాతీయ స్థాయి విద్యను అందిస్తోంది. మెథడాలజీలో అత్యుత్తమ శిక్షణపొందిన ఉపాధ్యాయులతో తరగతులు నడపడం ఈ పాఠశాల ప్రత్యేకత. గాలి,వెలుతురు లేని ఇరుకు గదుల ఖర్కానాలో ఒత్తిడితో కూడిన విద్యకు స్వస్తి పలికి పిల్లలను ఆల్‌రౌండర్లుగా తీర్చిదిద్దాలనే తల్లిదండ్రులకు జెమ్స్ ఒక వరం. కేజీ నుంచి స్కూల్ ఫైనల్ (12వ తరగతి) వరకు నాణ్యమైన విద్యతోపాటు, సృజనాత్మకతను వెలికితీసి ఆత్మవిశ్వాసంతో వారి శక్తియుక్తులను వినియోగించుకునేలా నూతన తరం విద్యార్థులను తయారు చేస్తున్నామని స్కూలు యాజమాన్యం వెల్లడించింది.

2022-2023 విద్యా సంవత్సరం నుంచి బైపీసీ, ఎంపీసీ, ఎంబైపీసీ, ఎంఈసీ విభాగాల్లో ప్లస్‌టూను ప్రారంభిస్తూ, విద్యార్థుల కోసం 40 కిమీ పరిధిలో ఉన్న విజయవాడ, గుంటూరు, తుళ్లూరుల నుంచి బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. ఎంబీబీఎస్ ప్రవేశ పరీక్ష నీట్ కోసం ప్రత్యేక కోచింగ్ కల్పిస్తున్నామని యాజమాన్యం తెలిపింది.

ఆన్‌లైన్ కస్టమర్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ ద్వారా విద్యార్థుల వార్షిక (ఎకడమిక్) విద్యాభ్యాసం, హాజరు వివరాలతోపాటు, స్కూల్ బస్సుల సమయాలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రుల సెల్‌లకు పంపుతారు. పాఠ్యాంశాలు సులభంగా అర్థం అయ్యేందుకు యానిమేషన్లు మాత్రమే కాకుండా ప్రఖ్యాతిగాంచిన బీబీసీ లైబ్రరీ, ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా, నేషనల్ జియోగ్రఫీ రూపొందించిన వీడియోలతో అత్యుత్తమ బోధన అందిస్తున్నారు. ఇందుకోసం ఆడియో విజువల్ రూమ్, ఏరో మోడలింగ్ లాబ్, పెద్ద గ్రంథాలయం, శారీరక, మానసిక వికాసం కోసం విశాలమైన ఆటస్థలం, క్రీడా సామాగ్రి కలిగింది 'జెమ్స్' మాత్రమే.

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు అంతర్జాతీయంగా రూపొందించిన ప్రత్యేక తత్వశాస్త్రం 'షార్పర్ థియరీ'లో భాగంగా సెంట్రల్ అకడామిక్ అండ్ రీసెర్చ్ టీంను ఏర్పాటు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 53 దేశాల్లో జెమ్స్ స్కూళ్లు ఉండగా, వాటి అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అంతర్జాతీయ స్థాయి విద్యకోసం ఎప్పటికప్పుడు ఎకడమిక్స్,కో-ఎకడమిక్స్‌ను రూపొందించి, అమలు చేస్తున్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య పొందే హక్కు ఉందని యాజమాన్యం గుర్తు చేస్తూ, జెమ్స్ స్కూల్ లో చదువుకున్న విద్యార్థులు దేశ, విదేశాల్లో స్థిరపడి ఎంతోమంది ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయక సలహాలు సూచనలు ఇవ్వడం గర్వకారణం అన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను తప్పక పాటిస్తూ తమ విద్యార్థులను రాబోయే తరాలకు గొప్ప మార్గదర్శకులుగా తయారు చేయటమే తమ లక్ష్యంగా పని చేస్తున్నామని స్కూల్ నిర్వాహకులు తెలిపారు. ఈ విద్యావిధానం ద్వారా జెమ్స్ విద్యార్థులు సమాజాన్ని, ఇతర విద్యార్థులను ప్రభావితం చేయడమే కాకుండా ప్రతి ఒక్కరూ సంపూర్ణ, ఆనందకరమైన జీవితాన్ని పొందేలా చేస్తున్నారు.

ప్రతి విద్యార్థికి వారివారి ఆసక్తినిబట్టి నైపుణ్యాలు, శక్తియుక్తులు దాగి ఉంటాయని దృఢంగా విశ్వసిస్తూ, ప్రతి కుటుంబం మంచి విద్యాలయాన్ని ఎంచుకునే అవకాశాన్ని తల్లిదండ్రులకు ఇస్తున్నామని... డి. ప్రసన్న రాణి తెలిపారు. ఒక్కటి మాత్రం ఖచ్చితంగా చెప్పగలమని మా స్కూలు అందించే నాణ్యమైన, నీతినియమాలతో కూడిన విద్యను అమెరికా, ఇంగ్లండ్, భారత్, లేదా ఐబీ కరిక్యులమ్ కూడా అందించలేదని ఘంటాపథంగా చెప్పగలమన్నారు. జెమ్స్ విద్యాలయాలు విలువలతో కూడిన కార్యక్రమాలు చేపడుతుందని, అందులో భాగంగానే జెమ్స్ కుటుంబాలకు రివార్డులు, ఏకత్వం, విద్యార్థులకు ఉపాధి, అందించడంతోపాటు ఇకపై కూడా మరిన్ని మేలైన కార్యక్రమాలను అందించగలమని ప్రసన్న రాణి వెల్లడించారు.

స్కూల్ భవనాలు

జెమ్స్ విద్యార్థి

తరగతి ప్రయోగశాల

క్రీడా ప్రాంగణం

కంప్యూటర్ ల్యాబ్

స్కూల్ బస్సులు

Principal : Prasannarani Joy
M.Sc, M.Ed, PGDEA

C.Manohar Reddy, M.Tech.
Manager School Operations & Marketing & Enrollments

జెమ్స్ ప్రత్యేకతలు

1. విశాలమైన ప్రాంగణం, హైటెక్ తరగతి గదులు
2. గుప్తనిధులను పోలిన గ్రంథాలయం
3. అత్యాధునిక సైన్సు,కంప్యూటర్ల ల్యాబ్‌లు
4. వివిధ క్రీడలకు ఆటస్థలం, వినోద కార్యక్రమాల మండలాలు
5. సంగీత,నృత్య,కళల ప్రదర్శనశాలలు
6. 2022-23 నుంచి ప్లస్ టూ క్లాసులు ప్రారంభం
7. 40 కిమీ పరిధి నుంచి స్కూలు బస్సుల సౌకర్యం
8. నీట్‌పరీక్ష కోసం ప్రత్యేక కోచింగ్

Contact Ph:
9666256666
9666436666

Email
info.guntur@gemspublicschools.co.in

Web
https://gemspublicschool-guntur.co.in

రాజధాని వార్తలు

పదవికి వన్నె తేవాలి

బిపిన్ రావత్ ఉత్తరాఖండ్‌లోని పౌరీ జిల్లాలో 16 మార్చి, 1958న జన్మించారు. ఆయన తండ్రి లక్ష్మణ్ సింగ్ రావత్ లెఫ్టినెంట్ జనరల్ స్థాయికి ఎదిగారు. రావత్‌కు భార్య మధులిక, ఇద్దరు కూతుళ్లు, ఓ కుమారుడు ఉన్నారు. బిపిన్ రావత్ 2020 జనవరిలో భారత దేశానికీ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా నియమితులయ్యారు. సిమ్లాలోని సెయింట్ ఎడ్వర్డ్ పాఠశాలలో, కటక్‌లోని నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చదువుకున్నారు. 1978 డిసెంబర్‌లో డెహ్రాడూన్‌లోని ఇండియన్ ఆర్మీ ట్రైనింగ్ సెంటర్‌లోని 11వ గూర్ఖా రైఫిల్స్ విభాగంలో 5వ రెజిమెంట్‌లో చేరారు. డెహ్రాడూన్‌లోని ఇండియన్ ఆర్మీ ట్రైనింగ్ సెంటర్‌లో ఇండియన్ ఆర్మీ డైరెక్టరేట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌తో శిక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. సెంట్రల్ రీజియన్‌లో లాజిస్టిక్స్ డివిజన్ అధికారిగా పనిచేశారు. ఆర్మీ సెక్రటరీ విభాగంలో అండర్ సెక్రటరీ ఆఫ్ డిఫెన్స్, సెక్రటరీ ఆఫ్ ఆర్మీగా కల్నల్ హోదాలో పనిచేశారు. వెల్లింగ్టన్‌లోని డిఫెన్స్ సర్వీస్ ట్రైనింగ్ కాలేజీలో గ్రాడ్యుయేట్ అయిన జనరల్ బిపిన్ రావత్ నేషనల్ డిఫెన్స్ కాలేజీ నుంచి వివిధ విభాగాల్లో పట్టభద్రుడయ్యారు. చెన్నై యూనివర్సిటీ నుంచి డిఫెన్స్ స్టడీస్‌లో ఎంఫిల్ పట్టా పొందారు. మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ చేశారు. అమెరికాలోని ఫోర్ట్ లీవెన్‌వర్త్‌లో సైనిక కమాండర్లకు ఇచ్చిన శిక్షణా తరగతులు హాజరయ్యారు. పురస్కారల విషయానికి వస్తే భారత ప్రభుత్వం పరమ విశిష్ట సేవా పతకం, ఉత్తమ యుద్ధ సేవా పతకం, ఉత్తమ యుద్ధ సేవా పతకం అతి విశిష్ట సేవా పతకం, అతి విశిష్ట సేవా పతకం, యుద్ధ సేవా పతకం, సేవా పతకం, విశిష్ట సేవా పతకాలను పొందారు.

0తరతరాలుగా సైన్యంలో పనిచేసిన చరిత్ర, అత్యున్నత సైనిక విద్యాలయాల్లో చదువుకున్న రావత్‌పై కొన్ని ఆరోపణలు, వివాదాస్పద అంశాలు ఉండటం విచారకరం. కాశ్మీరీలు సైన్యంపై రాళ్లు రువ్వడంతో ఓటు వేయడానికి వచ్చిన శాలువాలు నేసే వ్యక్తిని జీపుకు కట్టి అతనిని తీవ్రభయాందోళనలకు గురిచేశారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన సైనికులు ఇలా బరితెగించడం మానవ హక్కుల ఉల్లంఘన అని ప్రపంచ దేశాల్లో నిరసనలు పెల్లుబికాయి. అప్పటి కాశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ఈ ఘటనకు బాధ్యుడైన మేజర్ నితిన్ గొగాయిపై ఫిర్యాదు చేయగా, అతనిని శిక్షించడానికి బదులుగా రావత్ ప్రతిష్టాత్మక అవార్డును ప్రకటించడంతో ప్రపంచం ఉలిక్కిపడింది. కాశ్మీరీ పిల్లలను కాన్‌సంట్రేషన్ క్యాంప్‌ల్లో పెట్టాలని ఆయన సూచించడం ఏకీకృత సైనికాధికారి భావదారిద్ర్యానికి పరాకాష్ట. గతేడాది డిసెంబరులో ఉత్తరప్రదేశ్‌లోని గోరఖపూర్‌లోని మహారాణా ప్రతాప్ పరిషత్ సంస్థ 88 వార్షికోత్సవానికి ఆయన హాజరై ఆర్టికల్ 33, ఆర్మీయాక్షన్ 21, ఆర్మీరూల్ 90లను అతిక్రమించి, మత వ్యవహారాల్లో తలపెట్టారు. ఈ సమావేశానికి ముందు యూపీ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్‌తో కలసి గోరఖ్‌నాథ్ ఆలయాన్ని దర్శించి సైన్యంలోని హిందూయేతరులకు అభద్రతాభావాన్ని కలిగించారు. ఇందుకోసం ఆయన డిసెంబరు 4న జరగాల్సిన సైన్యం, నావికాదళం, వైమానిక దళ ప్రధానాధిపతులతో నిర్వహించాల్సిన సమావేశాన్ని కూడా వదులుకోవడం ఆక్షేపణీయం అయ్యింది. క్రైస్తవ దేశంగా ప్రకటించుకున్న అమెరికాలో ట్రంప్‌తో కలసి చర్చికి వెళ్లిన అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ మార్క్ మిలరీ కూడా ప్రజలకు పశ్చాత్తాపం ప్రకటించిన విషయం తెలిసిందే.

వాస్తవానికి ఎన్‌డీఏ ప్రభుత్వానికి ముందు త్రిదళ అధ్యక్షుడిగా రాష్ట్రపతి ఉండేవారు. ఒకే వ్యక్తి ఆధీనంలో ఈ మూడు దళాలు పనిచేస్తే అరాచక పరిణామాలు ఏర్పడవచ్చన్న ముందుచూపుతోనే భారత ప్రభుత్వం వాటిని ఏకీకృతం చేయలేదు. అయితే ఈశాన్య రాష్ట్రాల్లోను, కాశ్మీరులోను అమాయకులు, మహిళలపై సైనికుల అరాచకత్వం అనేక సార్లు బయటపడినప్పటికీ ఇప్పటిలా ఆర్మీ అధికారి రూల్స్‌ను అతిక్రమించిన సందర్భం లేదు. దీని అంతటికీ కారణం రాజకీయాలు అన్ని రంగాల్లోకి అక్టోపస్‌లా విచ్చలవిడిగా ప్రవేశించడమే అని చెప్పకతప్పదు. నూతనంగా నియమితులైన జనరల్ ఎం.ఎం నరవాణే ప్రజల అభీష్టం మేరకు ఆ పదవికి వన్నె తెస్తారని ఆశిద్దాం.

టోర్నడో బీభత్సం

100 మంది పైగా మృతి, అత్యవసర పరిస్థితి అమలు



రాజధాని వార్తలు, డెస్క్: అమెరికా ఈశాన్య రాష్ట్రాలపై ప్రకృతి పగపట్టింది.. కెంటకీ, ఆర్కాన్సాస్, టెన్నెస్సీ, మిస్సోరి, ఇల్లినాయిస్ రాష్ట్రాలపై టోర్నడోలు విరుచుకుపడ్డాయి. కెంటకీలో భారీ విధ్వంసం సృష్టించాయి. దీంతో పెద్ద సంఖ్యలో ఇళ్లు, భవనాలు దెబ్బతిన్నాయి. ఇంటిపైకప్పులు ఎగిరిపోయాయి. చెట్లు పెద్ద సంఖ్యలో నేలకూలాయి.. వాహనాలు కూడా దెబ్బతిన్నాయి.. ఎక్కడ చూసిన బీభత్స వాతావరణం కనిపించింది..

అమెరికా ఈశాన్య రాష్ట్రం కెంటకీలో టోర్నడో (సుడిగాలు) బీభత్సం సృష్టిస్తున్నాయి. సుడిగాలి ధాటికి సుమారు మంది 100 ప్రాణాలు కోల్పోయినట్లు ఆ రాష్ట్ర గవర్నర్ ఆండీ బెషీర్ తెలిపారు. రాష్ట్రంలో 300 కిలోమీటర్లకుపైగా పొడవున అనేక కౌంటీల్లో ఈ సుడిగాలి విధ్వంసం సృష్టించినట్లు తెలిపారు. ఓ క్యాండిల్ ఫ్యాక్టరీలో పైకప్పు కుప్పకూలటంతో భారీగా ప్రాణ నష్టం జరిగినట్లు చెప్పారు. కెంటనీ చరిత్రలో శుక్రవారం రాత్రి అత్యంత దుర్ధినంగా గవర్నర్ ప్రకటిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు ప్రకటించారు.

సహాయ చర్యల కోసం 180 మంది సిబ్బందిని రంగంలోకి దించామని, స్థానికంగా ఉండే పోలీసులు, ప్రభుత్వం ఉద్యోగులు సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శిథిలాల తొలగింపు కొనసాగుతున్నట్లు చెప్పారు. అంతకుముందు భీకర గాలుల కారణంగా ఇల్లినాయిస్ ఎడ్వర్డ్‌విల్లేలోని ఓ భారీ అమెజాన్ గోదాం ధ్వంసమైనట్లు అధికారులు వెల్లడించారు. దాదాపు 100 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. వారిని రక్షించేందుకు అధికారులు సహాయ చర్యలు చేపడుతున్నారు.

ఇక్కడి కాలిన్స్‌విల్లే ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ దీన్ని భారీ ప్రమాద ఘటనగా అభివర్ణించింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా, చనిపోయారా అనేది స్పష్టత రాలేదు. ఇల్లినాయిస్ స్టేట్ పోలీస్, ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ, స్థానిక అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తున్నారని, తానూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు గవర్నర్ జేబీ ప్రిట్జర్ తెలిపారు. మరోవైపు అర్కాన్సస్‌లో ఒకరు, టెన్నెసీలో ఇద్దరు ఈ తరహా ఘటనల్లోనే మృతి చెందారు. రాష్ట్రానికి తగిన సాయం అందించాలని ఫెడరల్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానికంగా అత్యవసర పరిస్థితి ప్రకటించినట్లు వెల్లడించారు.

అపార నష్టం

టోర్నడోల ధాటికి కెంటకీలోని గ్రేస్ కౌంటీలో అపారనష్టం జరిగింది.. మేఫీల్డ్ ప్రాంతంలోని క్యాండిల్ ఫ్యాక్టరీ తీవ్రంగా దెబ్బతింది.. ఆ సమయంలో అందులో 100 మంది వరకూ ఉన్నారని సమాచారం. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. 50 వేల మంది ప్రజలు చిమ్మ చీకట్లో కాలం గడుపుతున్నారు. కెంటకీలో సహాయ చర్యల కోసం 180 మంది సిబ్బందిని రంగంలోకి దించామని తెలిపారు. పోలీసులు, ప్రభుత్వం ఉద్యోగులు సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పట్టాలు తప్పిన రైలు

హాప్‌కిన్స్ కౌంటీలో వీచిన గాలుల తీవ్రతకు రైలు పట్టాలు తప్పింది.. దీంతో ఈ టోర్నడోల తీవ్రత ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఇల్లినాయ్‌లో అమెజాన్ గోడౌన్ కూడా టోర్నడోల ధాటికి ధ్వంసం అయ్యింది. గోడౌన్‌లో చిక్కుకున్న వాళ్లను సహాయక సిబ్బంది కాపాడారు.

దేశంలో మొదటి ఊపిరితిత్తుల మార్పిడి

హైదరాబాద్ : సికింద్రాబాద్ కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) డాక్టర్లు ఓ అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించి విజయవంతం చేశారు. ఈ తరహా శస్త్ర చికిత్స నిర్వహించడం దేశంలోనే ఇదే మొదటిసారి అని కిమ్స్ డాక్టర్లు చెబుతున్నారు. ఈ శస్త్ర చికిత్సను బ్రీతింగ్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటారని, క్రియాశీలకంగా ఉంటున్న ఊపిరితిత్తులను మరొకరికి అమర్చడం దీని ప్రత్యేకతని తెలిపారు. వైద్య శాస్త్రంలో దీన్ని **ఎక్స్‌వీవో ఆర్గాన్ పెర్ఫ్యూషన్ సిస్టమ్** అంటారు. ఓ మధ్య వయస్కుడికి ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేశారు కిమ్స్ డాక్టర్లు. కరోనా వైరస్ వ్యాప్తి చెందుతోన్న పరిస్థితుల్లో శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులకు గురై మృత్యువాత పడుతున్న వారికి ఈ తరహా శస్త్ర చికిత్స అందుబాటులోకి రావడం, అది విజయవంతం కావడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి.

ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతోన్న ఈ పేషెంట్ శ్వాస తీసుకోవడానికి ఈ ఏడాది ఆగస్టు నుంచి రోజూ 10 లీటర్ల ఆక్సిజన్‌ను వినియోగించాల్సి వచ్చేది. ఊపిరితిత్తుల పనితీరు దాదాపు క్షీణదశలో చేరిన సమయంలో డాకర్లు ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు. కిమ్స్ ఆసుపత్రిలో డాక్టర్ సందీప్ అట్టావర్, ఆయన సారథ్యంలోని బృందం ఈ శస్త్రచికిత్సను దాన్ని విజయవంతం చేసింది. ఎక్స్‌వీవో ఆర్గాన్ పెర్ఫ్యూషన్ సిస్టమ్ ద్వారా ఊపిరితిత్తులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటాయి. ఇందులో పని చేయని భాగం అంటూ ఏదీ ఉండదు. వేరొకరు దానం చేసిన ఊపిరితిత్తులు 30 శాతం మేర అధికంగా అవసరార్థులకు అమర్చడానికి వీలు ఉంటుంది.

ఈ ప్రక్రియలో ఊపిరితిత్తులు పాడైపోకుండా ఓ డివైస్ ద్వారా దాన్ని చల్లబరుస్తుంటారు. శ్వాస తీసుకుంటోన్న సమయంలో అది ఎలాంటి పనితీరును కనపరుస్తుందో.. చల్లబరిచేటప్పుడు అదే రకంగా ఉంటుంది. బ్రాంకోస్కోపీ ద్వారా యాంటీ బయాటిక్స్‌ను ఉపయోగించి ఇన్‌ఫెక్షన్‌కు గురైన ఊపిరితిత్తులను శుద్ధి కూడా చేసే వెసులుబాటు ఈ ప్రక్రియలో అందుబాటులో ఉంటుంది. ఇలా శుద్ధి చేసిన ఊపిరితిత్తులను అవసరార్థులకు అమర్చడం వల్ల మరింత వేగంగా ఆ పేషెంట్ కోలుకోవడానికి అవకాశం ఉందని కిమ్స్ డాక్టర్లు చెబుతున్నారు. ఇప్పటి వరకు అమెరికా, కెనడా, ఆస్ట్రియాల్లో మాత్రమే పరిమితంగా ఈ బ్రీతింగ్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విధానం అందుబాటులో ఉందని కిమ్స్ డాక్టర్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ సందీప్ అట్టావర్ తెలిపారు. దేశంలో తొలిసారిగా దీన్ని నిర్వహించామని అన్నారు. అత్యాధునికమైన ఎక్స్‌వీవో ఆర్గాన్ కండీషనింగ్ సిస్టమ్ అనేది ఓ అద్భుత విధానమని ఆయన పేర్కొన్నారు.

ఊపిరితిత్తులను తొలగించిన తరువాత దాన్ని బాక్స్‌లో ఉంచడం ఆనవాయితీ. ఆ సమయంలో చలికి కొంతభాగం దెబ్బతింటుంటుంది. ఎక్స్‌వీవో ఆర్గాన్ కండీషనింగ్ సిస్టమ్‌లో ఆ ఇబ్బంది ఉండదని చీఫ్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజీ డాక్టర్ విజిల్ రోహులన్ తెలిపారు.

మంగళగిరి పార్టీ ఆఫీసులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారితో చేనేత విభాగం చైర్మన్ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు గారు

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మంగళగిరి జన సేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విశాఖ ఉక్కు పరిరక్షణ సంఘీభావ దీక్ష విరమణ

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ముగ్గురు నిందితులకు రిమాండ్

రాజధాని వార్తలు, విజయవాడ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ముగ్గురు నిందితులకు ఏసీబీ కోర్టు రెండు వారాలు రిమాండ్ విధించింది. నిందితులు సౌమ్యాద్రి, ముఖేష్, వికాస్‌లను కోవిడ్ పరీక్షల కోసం మచిలీపట్నం తరలించారు. అనంతరం విజయవాడ జిల్లా జైలుకు తరలించనున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో జరిగిన కుంభకోణంపై సీఐడీ అధికారులు రెండో రోజూ దర్యాప్తు కొనసాగించారు. హైదరాబాద్‌తో పాటు పూణే, ముంబై, ఢిల్లీలోని షెల్ కంపెనీల రికార్డులను పరిశీలించి కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

ఈ కేసులో అప్పటి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవోగా వ్యవహరించిన గంటా సుబ్బారావు, డైరెక్టర్ కె.లక్ష్మీనారాయణలతో పాటు 26 మందిపై సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. మరిన్ని కీలక ఆధారాలను సేకరించడం కోసం సీఐడీ దర్యాప్తును మరింత ముమ్మరం చేసింది.

ఏపీలో ఒమిక్రాన్ కేసు

1వ పేజీ తరువాయి...

ఆర్టీపీసీఆర్ ఒమిక్రాన్ వేరియంట్‌ను గుర్తింపు

కొన్ని రకాల ఆర్టీపీసీఆర్‌పరీక్షలతో ఒమిక్రాన్ సోకిందో లేదో గుర్తించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అయితే ఇతర వేరియంట్లను గుర్తించడానికి మాత్రం జీనోమ్ సీక్వెన్స్ చేయాల్సి ఉందని తెలిపింది. వైరస్ సోకిన ప్రతి ఒక్క శాంపిల్‌ను జీనోమ్ సిక్వెన్సింగ్‌కు పంపించలేరు. ఈ ప్రక్రియ చాలా నెమ్మెదిగా సాగుతుంది. చాలా క్లిష్టమైంది. అలాగే ఖర్చుతో కూడుకున్నది కూడా.

జెనెటిక్ సీక్వెన్స్‌తో వెల్లడి

ఏ రకమైన వేరియంట్ సోకిందన్న విషయం తెలుసుకోవడానికి వైద్యులు ఆ రోగి శాంపిల్స్‌ను జెనెటిక్ సీక్వెన్సింగ్ కోసం ప్రత్యేక ల్యాబ్‌కు పంపించాల్సి ఉంటుంది. అక్కడ జెనెటిక్ సీక్వెన్సింగ్ సాయంతో ఒమిక్రాన్ జెనెటిక్ సిగ్నేచర్‌ను పరీక్షిస్తారు. థర్మో షిషర్ సైంటిఫిక్ కంపెనీ ప్రవేశపెట్టిన పీసీఆర్ పరీక్షతో కరోనావైరస్ ఇన్‌ఫెక్షన్‌ను గుర్తించడమే కాదు, అది ఏ వేరియంట్ అన్నదాన్ని కూడా పరీక్షిస్తుంది.

ఈ పరీక్ష కరోనావైరస్ మూడు భాగాలపై దృష్టి సారిస్తుంది. వీటిలో రెండు భాగాలు స్థిరంగా ఉంటాయి. ఇక మూడోది వైరస్ స్పైక్ ప్రొటీన్‌లో వచ్చిన మార్పులను గమనిస్తుంది.ఒక వ్యక్తికి ఒమిక్రాన్ వేరియంట్ సోకితే, టెస్టులోని మొదటి రెండు భాగాలు పాజిటివ్ వస్తాయి. కానీ ఒక వ్యక్తికి ఒమిక్రాన్ సోకినట్లయితే, వైరస్ స్పైక్ ప్రొటీన్ భాగంపై జరిపిన పరీక్షలో నెగెటివ్ వస్తుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న కేసుల్లో 99శాతం కేసులు డెల్టా వేరియంట్ కేసులే. డెల్టా వేరియంట్ విషయంలో మాత్రం ఒమిక్రాన్‌లో వస్తున్నట్లు మూడో భాగంలో నెగెటివ్ రావడం లేదు. థర్మో షిషర్ పీసీఆర్ టెస్టులో మూడు భాగాల్లోనూ పాజిటివ్ ఫలితాలే వస్తున్నాయి.

అంటే ఈ పరీక్ష చేసినప్పుడు మూడు భాగాల్లో పాజిటివ్ వస్తే..అది డెల్టా వేరియంట్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది.ఈ వేరియంట్ సోకిన వాళ్లకు చాలా తేలికపాటి కోవిడ్ లక్షణాలు మాత్రమే ఉన్నాయంటున్నారు.ఒంటి నొప్పులు, తీవ్రమైన అలసట ఉన్నట్లు చాలా మంది రోగులు చెబుతున్నారని డాక్టర్లు అంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ హెచ్చరికలు

బహిరంగ ప్రదేశాల్లో మాస్కు ధరించకపోతే రూ.100 జరిమానా, మాస్కులు లేకుండా షాపులు, వాణిజ్య ప్రదేశాల్లోకి అనుమతిస్తే యాజమాన్యానికి రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకూ జరిమానా విధించనున్నారు. దీనితోపాటూ నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలను రెండు రోజులు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారి సమాచారాన్ని 8010968295 నంబరుకు తెలియజేయాలని ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేసింది. అలాగే ప్రజలందరూ మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించడం తప్పనిసరి చేయాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

Reachout to Over 1 Lakh readers via Rajadhani Vartalu
Ph: 9440662699

Reachout to Over 2 Lakh readers via Rajadhani Vartalu Ph: 9440662699

పోరాటాల ద్వారానే హక్కుల సాధన

యండి.ఉస్మాన్ ఖాన్
సీనియర్ జర్నలిస్టు,
సీనియర్ కెమిస్టు

'నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం' అన్నట్లు, చాలా దేశాల్లో మానవ హక్కులకు పూర్తి భరోసా లేని పరిస్థితులు నేటికీ కనిపిస్తున్నాయి. రాచరిక, నియంతృత్వ పాలనలు అంతరించి, ప్రజాస్వామ్యాన్ని పూ మాలగా స్వీకరించిన భారత్ లాంటి దేశాల్లో సైతం మానవ హక్కుల హననం నిరంతరాయంగా కొనసాగుతోంది. యుద్ధాలతో విల విల లాడుతున్న దేశాల్లో, రాచరిక పాలన కొనసాగుతున్న దేశాల్లో మానవ హక్కులకు భద్రత లేదంటే ఒక అర్థముంది. కాని, ప్రజాస్వామిక దేశాల్లో కూడా మానవ హక్కుల హననం కొనసాగడం కంటే దారుణం ఇంకేముంటుంది? అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని గొప్పలు చెప్పుకొంటున్న భారత్‌లో కొనసాగుతున్న మానవ హక్కుల హననంపై ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు అక్షింతలు వేసినా మన పాలకుల్లో చలనం రాకపోవడం విడ్డూరం, విషాదం. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర దశాబ్దాల కాలం కావస్తున్నా, ఇప్పటికీ మనం హక్కుల గురించి మాట్లాడుకోవాల్సిన దుస్థితిలోనే ఉన్నాం. అంటే ఈ ఏడున్నర దశాబ్దుల కాలంలో ఏమీ జరగలేదని కాదు, ఈకాలంలో దేశం అనేక రంగాల్లో అభివృద్ధిని సాధించింది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మన దేశ ప్రగతి అంబరాన్ని తాకుతోంది. చాలా సంతోషం. కానీ, వాస్తవాభివృద్ధికి ఇదొక్కటే కొలమానం కాదుగదా.!

దేశంలోని పౌరులందరికీ ఎలాంటి వివక్ష, పక్షపాతం లేకుండా సమాన హక్కులు, సమాన అవకాశాలు లభ్యం కావాలి. ఏ దేశ స్వాతంత్ర్య, అభివృద్ధి ఫలాలైనా ప్రాథమికంగా అన్నివర్గాలు, అన్ని సముదాయాల ప్రజలకు సమానంగా, నిస్పక్షపాతంగా, న్యాయంగా అందాలి. అప్పుడే దేశ స్వాతంత్ర్యానికి, అభివృద్ధికి ఒక అర్థమనేది ఉంటుంది. భిన్నకులాలకు, మతాలకు, సముదాయాలకు ఆలవాలమైన మన భారత దేశంలో అన్ని సమాజాల వారికి, ముఖ్యంగా ఈదేశ మూలవాసులైన ముస్లిమ్ మైనారిటీలకు హక్కులు, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయా అంటే, సమాధానం కోసం నీళ్ళు నమలాల్సిందే. నిజంగానే ముస్లిమ్ మైనారిటీలకు హక్కులు, అభివృద్ధి ఫలాలు లభించి ఉన్నట్లయితే, లభిస్తున్నట్లయితే ఈనాడు వారి పరిస్థితి ఇంత దయనీయంగా ఉండేదికాదు.

దేశజనాభాలో షుమారు పాతిక కోట్లవరకూ ముస్లిం జనాభా ఉంది. వీరిలో 60 శాతం మంది నేటికీ దారిద్ర్య రేఖ దిగువన దుర్భరమైన జీవనం గడుపుతున్నారు. దీనికి ప్రధానకారణం ముస్లిమ్ సముదాయంలోని విద్యా లేమి అంటే అతిశయోక్తి కాక పోవచ్చు. కాని పాలకుల పాపాన్ని మనం విస్మరించలేం. ఈనాటికీ ముస్లిమ్ జనాభాలో షుమారు 43 శాతం నిరక్షరాస్యత ఉంది. 2001 లో ముస్లిమ్ లలో నిరక్షరాస్యతా శాతం 42. 5 ఉంటే ఇప్పుడు 42.7 శాతం. అంటే ఇంతటి సుదీర్ఘ ప్రస్థానంలో కేవలం 0. 2 శాతం మాత్రమే పెరుగుదల నమోదైందన్నమాట. ఇక దీన్ని బట్టి మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ఎంతగొప్ప కృషి చేశాయో, చేస్తున్నాయో మనం బాగా అర్థం చేసుకోవచ్చు. ఐదునుండి తొమ్మిది సంవత్సరాల మధ్య వయసు కల పిల్లల్లో కేవలం 50 శాతం ముస్లిమ్ పిల్లలు మాత్రమే పాఠశాలకు వెళుతున్నారు. పాఠశాలకు వెళ్ళి మధ్యలో బడి మానేస్తున్న పిల్లల జాబితాలో కూడా ముస్లిముల పిల్లలే అధికంగా ఉంటున్నారు. అయితే ఇక్కడ తమాషా ఏమిటంటే, ముస్లిమ్ మైనారిటీల వెనుక బాటుకు, దుర్భరదారిద్ర్యానికి విద్యా లేమి ఎంతకారణమో, వారు తమ పిల్లలను చదివించుకోలేక పోవడానికి ఆర్థిక వెనుక బాటు కూడా అంతేకారణం. ఈ రెండింటికీ మధ్య అవినాభావ సంబంధమేర్పడి వారి పరిస్థితి రెంటికి చెడ్డరేవడిలా తయారైంది. సర్కారు బడులేమో బాధ్యతాయుతంగా పనిచేయవు. కార్పొరేట్ పాఠశాలల్లో చదివించుకోడానికి వారి ఆర్థిక స్థోమత సహకరించదు. ఇదీ పరిస్థితి.

ఏదో ఒక రకంగా అష్టకష్టాలు పడి ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు దొరకడం అంత సులభమేంకాదు. ప్రభుత్వ ఉద్యోగాల్లోనే కాదు, ప్రైవేట్ రంగంలో కూడా వారికి ఉద్యోగాలు లభించవు. భయంకరమైన వివక్ష ఏమిటంటే, కొన్ని విభాగాలు అనధికారికంగా ముస్లిములకు ఉద్యోగాలు ఇవ్వరాదన్న విధానాన్ని పాటిస్తున్నట్లు కొన్ని సందర్భాల్లో తెలిసింది. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముస్లిములకు హక్కులు ఎలా లభిస్తాయి, వారి సంక్షేమం ఎలాసాధ్యం ?

ఇక కాస్త ఉన్నత స్థాయి ఉద్యోగాల విషయానికొస్తే, ఐ ఏ ఎస్ ల్లో 3. 0 శాతం, ఐ ఎఫ్ ఎస్ ల్లో 1. 8 శాతం, ఐ పి ఎస్ ల్లో 4. 0 శాతం, రైల్వేస్ లో 4. 5 శాతం, పోలీస్ శాఖలో 6. 0శాతం, ఆరోగ్య శాఖలో 4 శాతం, రవాణా శాఖలో 6.5 శాతం న్యాయ శాఖలో 7. 8 శాతం మాత్రమే ప్రాతినిధ్యం ఉంది. మొత్తంగా చూసినప్పటికీ ఏరంగంలోనూ ముస్లిమ్ మైనారిటీలకు వారి హక్కులు అందడం లేదని, పరిస్థితి ఏమాత్రం సంతృప్తి కరంగా లేదని మనకు అర్థమవుతోంది. జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ నివేదిక లోని 9 వ అధ్యాయం కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది.

ఇక రాజకీయ ప్రాతినిధ్యం విషయానికొస్తే, లోక్ సభ, రాజ్య సభల్లో మొత్తం సభ్యుల సంఖ్య 790. ఇందులో కేవలం 51 మంది మాత్రమే ముస్లిమ్ సభ్యులు. 245 మంది రాజ్య సభ సభ్యులకు 24 మంది, 545 మంది లోక్ సభ సభ్యులకు కేవలం 27 మంది మాత్రమే ముస్లిమ్ మైనారిటీలున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. శాసనసభల్లో ప్రాతినిధ్యం కూడా దీనికి భిన్నంకాదు. దేశంమొత్తం మీద 4 వేల పైచిలుకు శాసన సభ్య లుంటే, కనీసం 4 వందల మంది కూడా ముస్లిమ్ శాసన సభ్యులు లేరు. షుమారు పదిహేను రాష్ట్రాల్లో ఒక్క శాసనసభలో కూడా ముస్లిముల ప్రాతినిధ్యం లేదు. అసలు అదీ, ఇదీ అని కాకుండా ఏరంగంలో కూడా ముస్లిమ్ మైనారిటీల ప్రాతినిధ్యం ఏమాత్రం సంతృప్తికరంగా లేదన్నది నిర్వివాదాంశం.

దేశంలోని అతి పెద్ద రెండవ మెజారిటీ సముదాయ ప్రజలు అన్ని రంగాల్లో తమ హక్కుల నిరాకరణకు గురవుతుంటే, ఇక దేశ స్వాతంత్ర్యానికి, దేశ నాగరికతకు, ప్రగతీ వికాసాలకు ఏమైనా అర్థం ఉంటుందా ? భారత్ లాంటి లౌకిక, ప్రజాస్వామ్య దేశానికి ఇది మాయని మచ్చకాదా ? మైనారిటీల హక్కుల ఉల్లంఘన,వారిపట్ల వివక్ష, పక్షపాత విధానాలను ఇలాగే కొనసాగిస్తే అనేక త్యాగాలతో సాధించుకున్న స్వతంత్ర భారత భవిష్యత్తు ఖచ్చితంగా మసక బారిపోతుంది. కనుక ఇప్పటికైనా పాలక వర్గాలు కళ్ళుతెరిచి ముస్లిమ్ మైనారిటీల సంక్షేమానికి, స్వతంత్రభారతంలో న్యాయవంతమైన, రాజ్యాంగ బద్ధమైన వారి హక్కును వారికి అందించడానికి ప్రయత్నించాలి. దానికోసం వాళ్ళేదో చేయాల్సిన అవసరం లేదు. జస్టిస్ సచార్ నివేదికను అమలు పరిస్తేచాలు.

అయితే, ఎవరో ఏదో చేస్తారని ముస్లిములు కూడా గోళ్ళగిల్లుకుంటూ కూర్చుంటే సరిపోదు. ఓటుబ్యాంకు రాజకీయాలను తిప్పికొట్టి తమకు కావలసింది, తమకు దక్కాల్సింది సాధించుకునే దిశగా సామాజిక చైతన్యంతో, నిర్దిష్టమైన ప్రణాళికతో వజ్రసంకల్పం బూనాలి. ప్రజా ప్రాతినిధ్య చట్టాల్లో తమ హక్కువాటా పొందడానికి కార్యాచరణ రూపొందించుకోవాలి. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక, మౌలిక హక్కుల సాధన

వి.ఐ.టి.-ఏ.పి లో ఎథీనా అంతర్జాతీయ సదస్సు

- **వి.ఐ.టి.-ఏ.పి విశ్వవిద్యాలయం లో 2 రోజుల ఎథీనా అంతర్జాతీయ సదస్సు ప్రారంభం**

రాజధాని వార్తలు, అమరావతి: వి.ఐ.టి-ఎ.పివిశ్వవిద్యాలయంలో 2 రోజుల ఎథీనా అంతర్జాతీయ సదస్సు వర్చ్యువల్ విధానంలో ప్రారంభమయ్యింది. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రెస్‌తో కలిసి వి.ఐ.టి - ఎ.పి విశ్వవిద్యాలయం నాలెడ్జ్ పార్టనర్‌గా వి.ఐ.టి -ఎ.పిస్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ (VISH) యొక్క వార్షిక అంతర్జాతీయ సదస్సు (ATHENA)ను నిర్వహిస్తోంది. ఈసదస్సు 11న ప్రారంభమై , 12 డిసెంబర్ 2021వరకు వర్చ్యువల్ విధానంలో కొనసాగుతుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్ (స్ట్రాటజీ) డా. లజ్వంతి నాయుడు హాజరయ్యారు.ఆమె మాట్లాడుతూ వి.ఐ.టి -ఎ.పిలో సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ (VISH) కోర్స్ ప్రవేశ పెట్టడం సంతోషంగా ఉందని, సృజనాత్మకత, పరిశోధనాత్మక విద్యను అందించటంలో వి.ఐ.టి -ఎ.పి విశ్వవిద్యాలయం ముందుంటుందని తెలియచేసారు.సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ నేర్చుకోవటం ద్వారా ప్రశ్నించటం, పరిష్కరించటం అలవాటు అవుతుందని, మనిషి ఉన్నతికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేసారు. ఆత్మనిర్భర భారత్ లో భాగమై దేశ ప్రగతికి తోడ్పడాలని కోరారు.

వి.ఐ.టి. -ఏ.పివిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. ఎస్.వి. కోట రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ అనంతర ప్రపంచంలో హ్యూమానిటీస్లో, షల్ సైన్సెస్ యొక్క నమూనాను పునర్నిర్మించడం అనే అంశంపై వివిధ ప్రముఖ సంస్థల నుండి మేధావులు, అధ్యాపకులు పరిశోధన పత్రాలను సమర్పిస్తారని తెలిపారు.

వి.ఐ.టి ఫౌండర్, ఛాన్సలర్ డా. జి.విశ్వనాథన్ మాట్లాడుతూ ఈ సదస్సులో అంతర్జాతీయ, జాతీయ అతిథి వక్తలైన ప్రొఫెసర్ స్టాన్లీ బ్రున్, (ప్రొఫెసర్ ఎమెరిటస్, జాగ్రఫీ విభాగం, కెంటకీ విశ్వవిద్యాలయం, సా డా. గావిన్ బుయ్, (అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ అప్లైడ్ లింగ్విస్టిక్స్, హాంగ్ సెంగ్ యూనివర్శిటీ ఆఫ్ హాంగ్ కాంగ్) , మిస్.వీకే వింక్, (కార్యకర్త , సహా వ్యవస్థాపకురాలు - షేప్ యువర్ యూరప్ (SYE), ఎం.ఏఇన్ హ్యూమన్ రైట్స్ లా (SOAS, లండన్)) ప్రొఫెసర్ ఫెజా టి. అజ్మీ,(ప్రొఫెసర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ) డా.హరిప్రియ నరసింహన్, (అసోసియేట్ ప్రొఫెసర్ ఆంత్రోపాలజీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్) డా. వికాస్ కుమార్, (ఆర్థిక శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ , అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ, బెంగళూరు) లు హాజరై ఉపన్యసిస్తారని తెలియచేసారు

విఐటి-ఎపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్. డాక్టర్ సిఎల్‌వి శివకుమార్, డీన్ (విష్) డా. రజనీష్ మిశ్రా, అసోసియేట్ డీన్ (విష్) డా. సుస్మిత శ్యాంసుందర్, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కాక్లియర్ ఇంప్లాంట్ కార్యక్రమం ప్రారంభం

- మణిపాల్ హాస్పిటల్స్ 15వ వార్షికోత్సవ సందర్భంగా

- **సౌత్ ఆసియన్ లివర్ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్ తో అవగాహన ఒప్పందం చేసుకున్న మణిపాల్ హాస్పిటల్స్, విజయవాడ**
- **విజయవాడలో మొట్టమొదటి కాక్లియర్ ఇంప్లాంట్ కార్యక్రమం ప్రారంభం**
- **మణిపాల్ హాస్పిటల్స్ 15వ వార్షికోత్సవ సందర్భంగా,**
- **ఈ అవగాహన ఒప్పందంపై సౌత్ ఆసియన్ లివర్ ఇనిస్టిట్యూట్ , హైదరాబాద్ నుంచి డాక్టర్ టామ్ చెరియన్ మరియు మణిపాల్ హాస్పిటల్స్, విజయవాడ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి సంతకాలు చేశారు**
- **చిన్నారులకు అత్యుత్తమ నాణ్యత కలిగిన జీవనశైలిని అందించడం కోసం విజయవాడలో మొట్టమొదటి కాక్లియర్ ఇంప్లాంట్ కార్యక్రమం ప్రారంభం**

రాజధాని వార్తలు, విజయవాడ: తమ 15వ వార్షికోత్సవ సందర్భంగా, మణిపాల్ హాస్పిటల్స్ , విజయవాడ ఓ అవగాహన ఒప్పందంను అత్యుత్తమ సేవల ద్వారా నైపుణ్యం వృద్ధి చేసేందుకు భారతదేశపు ఒకే ఒక్క ప్రైవేట్ లివర్ ఇనిస్టిట్యూట్‌తో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ అవగాహన ఒప్పందంను మణిపాల్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో శ్రీ దిలీప్ జోస్ బీ మణిపాల్ హాస్పిటల్స్ సీఓఓ శ్రీ కార్తీక్ రాజగోపాల్ మరియు పూర్వ భారత క్రికెటర్ మరియు ఎన్‌సీఏ హెడ్ శ్రీ వీవీఎస్ లక్ష్మణ్ సమక్షంలో సౌత్ ఆసియన్ లివర్ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ టామ్ చెరియన్ తో మణిపాల్ హాస్పిటల్స్, విజయవాడ , హాస్పిటల్ డైరెక్టర్, డాక్టర్ సుధాకర్ కంటిపూడి చేసుకున్నారు.

మణిపాల్ హాస్పిటల్స్, విజయవాడ 2016లో లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్స్‌ను ప్రారంభించింది. అప్పటి నుంచి విజయవంతంగా 40 కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలను చేసింది. వీటిలో 35 మరణాంతర మార్పిడిలు కాగా 5 జీవించి ఉన్న వ్యక్తుల నుంచి సేకరించిన కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలు. వీటిలోనూ మూడు చిన్నపిల్లలకు సంబంధించిన కాలేయ మార్పిడి కేసులు.



ఇప్పుడు డాక్టర్ టామ్ చెరియన్ తన టీమ్‌తో బోర్డుపై చేరారు. వారు సంయుక్తంగా అత్యధిక సంఖ్యలో కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలు చేయడం ద్వారా సమర్థవంతంగా ప్రజలకు సేవలనందిస్తున్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ టామ్ చెరియన్ మాట్లాడుతూ "అత్యధిక సంఖ్యలో ప్రజలకు సేవలనందిస్తున్న భారతదేశంలో రెండవ అతిపెద్ద మల్టీ స్పెషాలిటీ హెల్త్‌కేర్ సంస్థతో ఒప్పందం చేసుకోవడం పట్ల సంతోషంగా ఉన్నాను. మణిపాల్ హాస్పిటల్స్ బోర్డ్‌పైకి రావడం ద్వారా కాలేయ సంరక్షణలో మా వైద్య నైపుణ్యం మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం మాకు లభించడంతో పాటుగా సమాజానికి అత్యుత్తమ చికిత్సలను అందించడమూ వీలవుతుంది. సంయుక్తంగా, మేము కాలేయ వ్యాధులు మరియు కాలేయ క్యాన్సర్‌లకు చికిత్సనందించడం పరంగా పరిశ్రమలో అత్యున్నత ప్రమాణాలను సృష్టించడానికి ప్రయత్నించనున్నాము" అని అన్నారు.

అదనంగా మణిపాల్ హాస్పిటల్స్, విజయవాడ ఇప్పుడు విజయవాడ నగరంలో మొట్టమొదటి కాక్లియర్ ఇంప్లాంట్ కార్యక్రమం ప్రారంభించింది. తద్వారా నగరంతో పాటుగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలను చేరుకోవడంతో పాటుగా అందుబాటులోని అత్యుత్తమ సంరక్షణ మరియు సదుపాయాలను తెలుపడం ద్వారా వారికి సహాయపడనుంది.

ఈ ప్రారంభం గురించి ఈఎన్‌టీ, హెడ్ అండ్ నెట్ సర్జరీ-కన్సల్టెంట్ డాక్టర్ వెంకట కృష్ణ సందీప్ మాట్లాడుతూ "కాక్లియర్ ఇంప్లాంట్‌ను చిన్నారులతో పాటుగా సెన్సరీ న్యూరల్ హియరింగ్ లాస్ (ఇంద్రియ సంబంధిత నాడీ వ్యవస్థ కారణంగా వినికిడిలోపం) కలిగిన పెద్దలకు అమరుస్తారు. ఇప్పటి వరకూ, మేము నాలుగు సంవత్సరాల లోపు వయసు కలిగిన ఇద్దరు చిన్నారులకు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జన్ డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు మెంటార్‌షిప్ కింద శస్త్రచికిత్స చేశాము. చిన్నారులకు అత్యుత్తమ నాణ్యత కలిగిన జీవితం అందించడంతో పాటుగా లోపాలనేవి భవిష్యత్‌లో వారు సాధించబోయే విజయాలకు ఏమాత్రం అవరోధం కాకూడదన్నది మా ప్రథమ లక్ష్యం." అని అన్నారు.

మణిపాల్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో శ్రీ దిలీప్ జోస్ మాట్లాడుతూ " సౌత్ ఆసియన్ లివర్ ఇనిస్టిట్యూట్ తో భాగస్వామ్యం చేసుకోవడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము. ఈ భాగస్వామ్యంతో భారతదేశంలో కాలేయ వ్యాధుల చికిత్సను మరింత మెరుగుపరచడంతో పాటుగా ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోని అత్యుత్తమ క్లినికల్ సంరక్షణతో సమానంగా అందించగలము. మణిపాల్ హాస్పిటల్స్‌లో ఈ నూతన జోడింపు మరో మైలురాయిగా నిలువడంతో పాటుగా మన దేశ వైద్య సంరక్షణ వ్యవస్థలో కాలేయ వ్యాధుల చికిత్సల పరంగా పురోగతికి మరియు అత్యాధునిక ఆవిష్కరణలకు మార్గం సుగమం చేయనుంది. వైద్య నైపుణ్యం, శస్త్రచికిత్స సంరక్షణ, సమగ్రత పరంగా మరింత అభివృద్ధిని ఇది సాధ్యం చేయడంతో పాటుగా కాలేయ వ్యాధుల చికిత్స పరంగా మరింత విజయశాతం నమోదు చేయడంలోనూ తోడ్పడనుంది" అని అన్నారు.

మణిపాల్ హాస్పిటల్స్, విజయవాడ-హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ " డాక్టర్ టామ్ చెరియన్ మా బోర్డ్‌పై చేరడంతో, ఇప్పుడు సంయుక్తంగా మేము అత్యుత్తమ శ్రేణి కాలేయ మార్పిడి సేవలను విజయవాడ మరియు చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు తీసుకురానున్నాము. విజయవాడలో మొట్టమొదటి కాక్లియర్ ఇంప్లాంట్ కార్యక్రమం ప్రారంభించడంతో ఈ ప్రాంతపు చుట్టుపక్కల ప్రజలకు అత్యుత్తమ ఆరోగ్య ఫలితాలను తీసుకువచ్చే అవకాశం మాకు కలిగింది" అని అన్నారు.

అంతేకాదు, డిసెంబర్ 05వ తేదీన జరిగిన 10కె/5కె రన్ విజేతలను వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ కార్యక్రమంలో నగదు బహుమతితో పూర్వ భారత క్రికెటర్, ఎన్‌సీఏ హెడ్ శ్రీ వీవీఎస్ లక్ష్మణ్ సత్కరించారు.

రైతుల్ని నిరాశ పరిచిన జనసేనాని

రాజధాని వార్తలు, మంగళగిరి: అమరావతిని ఏకైక రాజధానిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ న్యాయ స్థానం టు దేవస్థానం పేరిట రైతులు పాదయాత్ర చేపట్టారు.ఈ నెల 14 వ తేదీ నాటికి పాదయాత్ర 45 రోజులకు చేరనుంది.తిరుపతి లో ముగియనున్న ఈ పాదయాత్ర లో పాల్గొనాలని మాజీ జడ్పిటిసి తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య ఆధ్వర్యంలో అమరావతి జేఏసీ తరపున రైతులు ఆదివారం దీక్షా శిబిరంలో పవన్ కళ్యాణ్ ను కలిశారు.దీక్షకు సంఘీభావం తెలపాలని కోరారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు వారిని తీవ్ర నిరాశకు గురి చేసినట్లు తెలుస్తోంది.జై అమరావతి కాదు జై ఆంధ్ర అంటూ నినదించండి అని పవన్ సూచించినట్లు తెలిసింది.పాదయాత్ర లో తాను పాల్గొనే విషయంలో స్పష్టత ఇవ్వలేదని చూద్దాం అని సరి పెట్టారని అంటున్నారు.ఈ నేపథ్యంలో రైతులు నిరాశకు లోనయినట్లు తెలుస్తోంది.

జెనీటో యూరినరి శస్త్రచికిత్స 33వ వార్షిక సమావేశం

రాజధాని వార్తలు, మంగళగిరి: సైన్స్ పెరిగితే పేషెంట్ కు ఉపయోగం ఉంటుందని,గుంటూరు జిల్లా, మంగళగిరి NRI లో రెండు రోజులు జరుగుతున్న సొసైటీ ఆఫ్ జెనీటో యూరినరి సర్జన్స్ రెండు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి 33 వ వార్షిక సమావేశంలో సీనియర్ వైద్యులు అన్నారు. జెనీటో యూరినరి శస్త్రచికిత్స కు సబందించిన నూతన వివిధ అత్యాధునిక విధాన ప్రక్రియలతో పాటు పరిశోధనాత్మక విషయాల గూర్చి సవివరంగా వివరించడం వలన ఈ రంగంలో పనిచేస్తున్న వైద్యులకు,వైద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని, రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఈ సమావేశంలో పాల్గొన్న ప్యాకల్టీ తో పాటు అంతర్జాతీయం గా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన ప్రముఖుల ప్రజెంటేషన్ అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి అని వైద్యులు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలు గా విభజన జరిగినప్పటికీ ఈ వార్షిక సమావేశం కలసి చేయడం సంతోషంగా ఉందని అందరూ హర్షం వ్యక్తం చేశారు.

RAJADHANI CLASSFIED Ad. Call 9440662699 rajadhanivartalu.com

విద్య

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి, 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి, 94930657
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ ఏపీ నీరుకొండ 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు 0863-2370444
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు 0863-2119726

■ జెమ్స్ స్కూల్
సిబియస్ఇ బోర్డు అఫిలియేటెడ్ న్యూఢిల్లీ : 130492, డోర్ నెంబర్:145 ఆర్టిపిడికె టౌన్షిప్, ఆపోజిట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాజా గ్రామం, మంగళగిరి మండల్, గుంటూరు-522510 , ఆంధ్రప్రదేశ్
అడ్మిషన్స్ కాంటాక్ట్ : 9666256666
ఫ్రంట్ ఆఫీస్ నెంబర్ : 9666436666
ఇమెయిల్:
info.guntur@gemspublicschools.co.in
వెబ్ : gemspublicschool-guntur.co.in
ఫేస్బుక్ : @gpsguntur

హాస్పిటల్స్

- అక్షఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డా.యంఎ.రెహమాన్, విజయవాడ 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- **సాగర్ బోర్ వెల్స్** ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి 7981075683, 9652246869
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, 8008685824
- శాస్త్రి బామ్, ఆయుర్, మంగళగిరి 7999959999
- నుఫేస్ క్లినిక్, డాక్టర్ మెహబూబ్ షేక్ 9849122788
- ఎ.ఏసుబాబు, న్యూసిటీ లింబ్ సెంటర్, గుంటూరు, 9951066705

సంస్థలు / విక్రేతలు

- వైస్సార్ బహుజన సంక్షేమ సంఘం, 6305479394
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్, 9908188454
- దివ్య వెడ్డింగ్ కార్డ్స్ విజయవాడ 0866-2479651
- ఫీల్మ్ దర్శకత్వం, ఫిరోజ్, 9246400125
- వీడియో షూటింగ్, హరీష్, 9666643567
- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్, నవీన్ 6305479394
- గాలిసా, యస్ రియల్ ఎస్టేట్ అమరావతి, 7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్, నవీన్, 9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ ,మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి 8004252422
- చైతన్య జి.జి బ్యాంక్ రాయపూడి, గుంటూరు జిల్లా, 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్ ,తాడేపల్లి 0863-2340678
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ ,మాస్క్స్, 001-2489965595
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి, 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్, మంగళగిరి 994860855
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ 7793903754, digitalexponents.in
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220,9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహింపట్నం 9502727306

ధార్మిక సంస్థలు

- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- శాంతిదూత మినిస్ట్రీస్ , మంగళగిరి , 9110521321
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా, అధ్యక్షులు, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054

వివాహ వేదికలు

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613

'S' Rice Suppliers
Eat Healthy
Ph: 9849741984

కావలెను

■ కోటక్ బ్యాంకు అనుబంధ సంస్థ లో పనిచేయుటకు అనుభవంగల రిటైర్డ్, విఆర్ఎస్ టీచర్స్ & గృహిణులు కావలెను. అర్హత : ఎస్ఎస్సి టు పీజీ వరకు ఫోన్: 8919728149

- ముస్లిం వివాహ వేదిక వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ 94412 83720
- ఏపీ ముస్లిం మాట్రిమోనియల్స్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ 70135 92689 (వరకట్నం ఆశించనివారి వివాహ వేదిక)

- **Apartment for Sale**
Sri Vallabha Heights,Devapuram 1st line, Guntur town, Sft: 1750 Northeast facing
* Car parking available * 3rd floor, 3 bed rooms * Apartment construction in 2017, 4 years old, Call : 9440662699

శివగోల్డెన్ విల్లాస్ బ్రోచర్ ఆవిష్కరణ

రాజధాని వార్తలు, గుంటూరు: గుంటూరు నగరంలో ప్రముఖ బిల్డర్ శివ కన్స్ట్రక్షన్స్ అధినేత ఆళ్ల శివారెడ్డి, ఆళ్ల నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో అదవి తక్కెళ్ళపాడు నందు నిర్మిస్తున్న శివగోల్డెన్ విల్లాస్ నిర్మాణానికి సంబంధించి భూమి పూజ, బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలియజేస్తున్న రాష్ట్ర హోం శాఖామాత్యులు మేకతోటి సుచరిత, గుంటూరు నగర పాలక సంస్థ మేయర్ శ్రీ కావటి శివనాగ మనోహర్ నాయుడు, యమ్‌పి మోపిదేవి వెంకటరమణ, యమ్‌యల్ఎ లు మహమ్మద్ ముస్తఫా ,మద్దాళి గిరిధర్, యమ్ యల్ సి లు లేళ్ళ అప్పిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, మధ్య విమోచన కమిటీ చైర్మన్ లక్ష్మణ రెడ్డి, ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా అనురాధ ,మాజీపార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల రెడ్డి ,స్థానిక కార్పొరేటర్ స్మిత పద్మజా, గాజ సుబ్బారావు,పార్టీ ముఖ్య నాయకులు,స్థానిక పెద్దలు పాల్గొన్నారు

ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అంటూ అమరావతి రైతులు తలపెట్టిన న్యాయస్థానం నుండి దేవస్థానం వరకు మహా పాదయాత్రలో 42 వ రోజు గుంటూరు యమ్ పి గల్లా జయదేవ్ , రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు యర్రా యస్ రాజు తో ఆవుల రవి కిరణ్ కృష్ణాయ పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ, ఈపూరి పెద్దబ్బాయి కృష్ణా పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి

నిరంతరం ఉద్యమాలను చేసిన మహనీయుడు నిమ్మగడ్డ

- **కష్టజీవుల సమస్య పరిష్కారం కొరకు నిరంతరం ఉద్యమాలను చేసిన మహనీయుడు నిమ్మగడ్డ**

రాజధాని వార్తలు, మంగళగిరి: జీవుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం ఉద్యమాలు చేసిన మహనీయుడు నిమ్మగడ్డ రామ్మోహన్రావు అని సిపిఎం గుంటూరు తూర్పు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చేంగయ్యా అన్నారు. మాజీ ఎమ్మెల్యే, జిల్లా నాయకులు అమరజీవి నిమ్మగడ్డ రామ్మోహన్రావు 13 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మంగళగిరి పట్టణంలో గల నిమ్మగడ్డ రామ్మోహన్రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చెంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం పేద ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలం అవుతున్నారు.

అదేవిధంగా రాష్ట్రంలో వైసిపి టిడిపి పార్టీలు ప్రజా సమస్యలను పక్కదోవ పట్టించడానికి వ్యక్తిగత విమర్శలతో ఆ రెండు పార్టీలు కాలం గడుపుతున్నాయి అని విమర్శించారు.

వైఎస్ఆర్ కు భారతరత్న ఇవ్వాలని...

● వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ బాలకృష్ణ(బాలు)

● దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ కు భారతరత్న ఇవ్వాలని వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ బాలకృష్ణ(బాలు)...

భారత దేశంలోనే అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ,రాష్ట్ర శాసనసభ, శాసనమండలి, పార్లమెంటు సభ్యులకు విన్నవించుకుంటున్నానని కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం, పొన్నెపల్లి గ్రామానికి చెందిన సి. బాలకృష్ణ(బాలు) తెలిపారు. ప్రస్తుతం వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ గా బాధ్యతలు నిర్వహిస్తున్న బాలకృష్ణ(బాలు) దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా పనిచేసి తెలుగు ప్రజల జీవితాలపై చెరగని ముద్ర వేశారన్నారు. 2003లో మండువేసవిలో దాదాపు 1467 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి మొదలుపెట్టిన ప్రజా రంజక పథకాలలో కొన్ని మీకొరకు...

ప్రాణాలు నిలిపిన ఆరోగ్యశ్రీ...

ఒక సగటు కుటుంబం అప్పులు పాలు అవ్వడానికి అనారోగ్యమే ముఖ్యకారణం. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించినటువంటి మహానేత. 108...ఆపద సమయాల్లో అందరికి తెలిసిన ఫోన్ నెంబర్ 108. ఒక్క ఫోన్ కాల్తో కుయ్ కుయ్ అంటూ అంబులెన్స్ తెచ్చే 108 సేవ... ఈయన ఆలోచన నుంచే పురుడుపోసుకుంది. రోడ్ యాక్సిడెంట్ లో కొన్ని లక్షల మంది కి ప్రాణం పోసింది ఈ 108.

104 అయితే పల్లెలకు వెళ్లి షుగరు, బీపీ లకు టెస్ట్లు చేయడం . జ్వరం లాంటి చిన్న చిన్న రోగాలకు వైద్యం అందించి మందులు ఇచ్చేవారు.

వృద్ధాప్య పెన్షన్లు...

చంద్రబాబు నాయుడు హయాంలో ఒక్కో గ్రామంలో పది మంది కంటే తక్కువే పెన్షన్ తీసుకునేవారు. కొత్త వాళ్లకు పెన్షన్ ఇవ్వాలంటే అప్పటికే పెన్షన్ వస్తున్న వాళ్లలో ఒకరు చని పోవాల్సిందే. అంత దారుణంగా ఉండేది పరిస్థితి. ఈయన అధికారంలోకి వచ్చిన తర్వాత 75 రూపాయలు ఉండే పెన్షన్ ను 200 రూపాయలకు పెంచి, ఒక వృద్ధాప్య పెన్షన్ కాదు... వితంతువులకు, వికలాంగులకు ,నేత కార్మికులకు... రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లభించే విధంగా చర్యలు చేపట్టారు.

అభయ హస్తం

అభయహస్తం కింద కోటి మందికి నెలకు 500 రూపాయల నుంచి మొదలుపెట్టి పింఛన్ ఇవ్వాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

ఉచిత విద్యుత్

ఉచిత విద్యుత్ హామీ ఆచరణ సాధ్యం కాదంటూ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు గట్టిగా వ్యతిరేకించినా, ఈయన అమలు చేసి చూపించిన తీరు చూసి చంద్రబాబు తన అభిప్రాయాన్ని మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పావలా వడ్డీ... ఇందిర క్రాంతి పథకం

మహిళలంటే ప్రత్యేకమైన గౌరవాభిమానాలు ప్రదర్శించటం ఈ నైజం! మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటే వారి సమస్యలు చాలావరకు పరిష్కరించబడతాయి అనేది ఈయన విశ్వాసం ! గత ప్రభుత్వం మహిళా సంఘాలకు వందల కోట్ల రూపాయల మేరకు, అది రూపాయి వడ్డీ కి, అది కూడా అతి తక్కువ సంఘాలు ఇస్తేతే.... ఈయన హయాంలో వేల కోట్ల రూపాయలు కేవలం పావలా వడ్డీకి ఇవ్వడంతో... ఎక్కువ సంఘాలు ఏర్పడ్డాయి.

వ్యవసాయం

రైతు దేశానికి వెన్నుముక అని రైతు క్షేమంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని మొదటినుంచి నమ్మిన వ్యక్తి ఈయన! అలాంటిది... అసలు" వ్యవసాయమే దండగన్న" అన్న ధోరణితో గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేయడంతో వాళ్ళు వలసపోవడం, అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడి జీవితాలు అతలాకుతలమవడం కళ్ళారా చూసిన ఈయన తాను అధికారంలోకి వచ్చాక వాళ్లని అన్నివిధాలా ఆదుకొని రైతులను రాజుగా వ్యవసాయాన్ని పండగ చేయాలని సంకల్పించి ఉచిత విద్యుత్తు ఆరోజు వరకు ఉన్న కరెంటు బకాయిల మాఫీ, చనిపోయిన రైతు కుటుంబాలకు పరిహారం, రైతులకు రుణ మాఫీ కూడా కేంద్ర సాయం తో చేయించు గలిగారు. ఫీజు రీయింబర్స్మెంట్ అయినా, రైతులకు ఇన్సూరెన్స్ అయినా ,పంటలకు బీమా సౌకర్యమైన, ఇన్పుట్ సబ్సిడీ అయినా, మద్దతు ధర అయినా, ఎరువులు.. విత్తనాల సబ్సిడీ అయినా, రైతుల కోసం చేసినవే!

ఫీజు రియంబర్స్మెంట్

ఏ పేద వాడైనా రెండే రెండు కారణాలతో అప్పులు పాలవుతాడు ఒకటి పిల్లల్ని చదివించడానికి రెండు ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్కు పోవాల్సి వస్తే! పేదరికం వల్ల ఉన్నత చదువులు చదువుకోకుండా ఉండే పరిస్థితి కానీ అప్పులు పాలయ్యే పరిస్థితి కానీ రాకూడదని ఆలోచనతో... డాక్టర్లు, ఇంజనీర్లు , లాయర్లు, ఐఏఎస్ లాంటి పెద్ద పెద్ద చదువులు ప్రతి పేదవాడు చదువుకోవాలని వాటివల్ల వాళ్ళ కుటుంబాలు ఆర్థికంగా స్వావలంబన చెందలన్న సంకల్పంతో దేశంలోనే తొలిసారిగా ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించారు. విద్యా రంగం పట్ల తన ప్రభుత్వ ప్రాధాన్యతను చాటిచెప్పారు. తద్వారా ఉన్నత చదువులు అభ్యసించే మహత్తర అవకాశాన్ని వారికి కి కల్పించారు.

మైనార్టీలకు..

ముస్లిములు వెనుకబడి ఉండటానికి ఆర్థిక వెనుకబాటు, వసతుల లేమి, విద్యార్థులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ లేకపోవడం ప్రధాన కారణమని గుర్తించారు. 50 లక్షల మంది ముస్లిం మైనారిటీలకు లక్ష రూపాయలు లోపు ఉన్న అప్పును రుణమాఫీ చేసి, దేశంలోనే మైనారిటీలకు విద్య ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఈయనే!

బడుగు బలహీన వర్గాలకు...

బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా నిలబెట్టే దిశగా ప్రత్యేకమైన పథకాన్ని ప్రవేశపెట్టారు దీనిలో భాగంగా లక్ష రూపాయల లోపు లోనున్న ఎస్టీలకు, బీసీలకు, చేనేత కార్మికులకు కొన్ని వందల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారు.

భూ పంపిణీ.ఇందిర ప్రభ

భూమి లేని నిరుపేదలకు ప్రత్యేకించి ఎస్సీ ఎస్టీలకు భూములు పంచె కార్యక్రమానికి అధికారంలోకి రాగానే ఈయన శ్రీకారం చుట్టారు. దాదాపు 6 లక్షల ఎకరాలు పైన 4.3 లక్షల మంది పేదలకు పంపిణీ చేసి పట్టాలు ఇచ్చారు

ఇంద్రమ్మ గ్రామాలు

పల్లెసీమలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలు. పల్లెసీమల సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అని చెప్పిన బాపూజీ మాటలు స్ఫూర్తిగా స్వీకరించి, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతమైంది. గృహ నిర్మాణం ,త్రాగునీరు ,రోడ్డు నిర్మాణం, విద్యుత్ సౌకర్యం ,వైద్య సేవలు, పెన్షనులు,స్కూల్స్ లాంటి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలన్నిటిని నుండి ఒక చోటకు చేర్చి ఇందిరమ్మ పథకం ద్వారా అమలు చేసింది ఈయన ప్రభుత్వం.

ఇందిరమ్మ ఇల్లు... రాజీవ్ గృహకల్ప

పక్కా ఇల్లు ప్రాథమిక హక్కుగా భావించి గుడిసెలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దే దిశగా ప్రజలందరికీ పక్కా ఇల్లు సమకూర్చాలని లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇల్లు పట్టణాల్లోరాజీవ్ గృహకల్ప పథకాలను ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా మనరాష్ట్రంలో 46 లక్షలు ఇల్లు కట్టారు.

జలయజ్ఞం..

జలయజ్ఞం ద్వారా బీడు భూములను సాగులోకి తెచ్చి శాశ్వతమైన గ్రామీణ అభివృద్ధి చేయాలని ఎంతో ఆరాటపడ్డారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలయజ్ఞం పేరిట... 86 ప్రాజెక్టులు ప్రారంభించారు. ఈయన హయాంలో 12 ప్రాజెక్టులు పూర్తి చేశారు. మరో 21 ప్రాజెక్టులను పాక్షికంగా పూర్తి చేసి 20 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించారు.

డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తి, ఆయన ఆశయాల సాధనకు, బహుజనుల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. కుల, మత, వర్గ, వర్ణ రాజకీయాలకతీతంగా మానవత్వమే తన అభిమతంగా భావించి ప్రజా సంక్షేమ సుపరిపాలన అందించినటువంటి దివంగత ప్రియతమ ఏపీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారికి భారత దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ బాలకృష్ణ(బాలు) కోరారు.

– సి.బాలకృష్ణ (బాలు)

కుప్పం మున్సిపల్ ఎలక్షన్ క్యాంపెయిన్ లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్ద రెడ్డి తో బాలు...

ముదిరాజుల ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం లో అతిథిగా వచ్చిన బాలుకు సన్మానం

కుప్పం ఇంచార్జ్ వైయస్సార్ పార్టీ ఎమ్మెల్సీ భరత్ తో...

ఎమ్మెల్సీగా ఎన్నికైన భరత ను గజమాలతో సన్మానిస్తున్న బాలు

వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వల్లెపు వీరరాఘవయ్య తో

ప్రభుత్వ సలహాదారులు ప్రజా సంబంధాలు, వైఎస్ఆర్పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గాయత్రి తో

దివంగత మాజీ ముఖ్యమంత్రి జనహృదయనేత వైయస్సార్ కు బాలు ఘన నివాళి

విజయవాడలో జరిగిన నేషనల్ హ్యూమన్ రైట్స్, యాంటి కరెప్షన్ కౌన్సిల్ సమావేశంలో బాపట్ల యమ్ పి నందిగం సురేష్, విజయవాడ సెంట్రల్ యమ్ యల్ ఎ మల్లాది విష్ణు పాల్గొని, కరోనా విపత్తు సమయంలో అత్యుత్తమ ప్రజా సేవలందించిన కరోనా వారియర్స్ కు దుశ్శాలువతో సత్కరించి, మెమెంటో లను అంద చేసిన దృశ్యం - రాజధాని వార్తలు డెస్క్



వెంకట్రామిరెడ్డి బర్త్ డే సందర్భంగా కాజా గ్రామ పరిధిలో ఉన్న ఆమోదిని అనాథాశ్రమంలో ఉన్న పిల్లకు పండ్లు, కూరగాయలు పంపిణి చేసి, అనాథాశ్రమంలో ఉన్న పిల్లకు తమ సహాయ సహకార్యాలు ఎల్లపుడు ఉంటాయని వెంకట్రామిరెడ్డి తెలిపారు –రాజధాని వార్తలు డెస్క్

ఇటీవల ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం విక్టర్ ప్రసాద్ ను విజయవాడలోని వొరి చాంబర్ నందు రిటైర్డ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రముఖ హైకోర్ట్ అడ్వకేట్ కోలవెంటి పృథ్వి రాజు మర్యాదపూర్వకంగా కలిసి దళిత జాతి అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన, మహారాష్ట్ర పర్యటన వివరాలు చర్చించడం జరిగింది – **-రాజధాని వార్తలు డెస్క్**

పాడేరు : పొగమంచుతో పాటు మేఘాల కొండగా విశ్వవ్యాప్తి పొందిన వంజంగి హిల్స్

అధ్యాత్మిక సందడికి మారు పేరు క్రీస్తు జయంతి...

● ఎమ్మెల్సీ మురుగుడు సందేశం

రాజధాని వార్తలు డెస్క్: ప్రపంచ వ్యాప్తం గా డిసెంబర్ నెలలో ఉండే క్రిస్మస్ సందడి కి ఓ దివ్యమైన అధ్యాత్మిక అర్థం ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. పట్టణం లోని సైమన్ మెమోరియల్ ప్రేయర్ హాల్ లో శుక్రవారం ఆరంభమైన క్రిస్మస్ ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఇరవై రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాల ప్రారంభ సభకు నిర్వాహకులు కే.రూఫస్ అధ్యక్షత వహించారు. మురుగుడు మాట్లాడుతూ క్రీస్తు సందేశాలను ఆచరించాలని కోరారు.ఇంకా ఈ సభలో మండల విద్యాశాఖ అధికారి ఎం. లక్ష్మి నారాయణ,ప్రముఖ ఆధ్యాత్మిక సందేశకులు పాస్టర్ జోసెఫ్ కొడమల, పాస్టర్ కే కే రవి కుమార్, పారిశ్రామిక వేత్త మోతుకురి సాంబశివరావు,మాజీ కౌన్సిలర్ కొమ్మారెడ్డి నానీ సిస్టర్ ఉదయ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ ఉద్యోగులకు న్యాయం చేస్తారని నమ్మకముంది...

● **ఏపీ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం**

రాజధాని వార్తలు, అమరావతి: పిఆర్సీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి న్యాయం చేస్తారని నమ్ముతున్నట్లు ఏపీ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు.

సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు 27 శాతం ఐఆర్ ను ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఇటీవల తిరుపతిలో సీఎం ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత పిఆర్సీ విషయంలో రాష్ట్రంలోని 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు సంతోష పడే విధంగా మెరుగైన పీఆర్సీని సీఎం అమలు చేస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నామని,ఆ విధంగా చెయ్యాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నట్లు సామల తెలిపారు.

TANA President - Visited APNRT

Lavu Anjaiah Chowdary,President,Telugu Association of North America(TANA)visited APNRT Society recently.Venkat S.Medapati, President of APNRT, Advisor to NRT Affairs,Services&Investments APNRTS spoke about CM Y.S. Jagan's vision for Telugu diaspora & presented the services &welfare activities of AP Non Resident Telugu Society for NRTs.Both presidents have discussed on possible ways to collaborate organizationally on various services globally.

జనవరి 1 నుంచి పుస్తక మహోత్సవం

రాజధాని వార్తలు విజయవాడ, జనవరి 1వ తేదీ నుంచి 32వ పుస్తక మహోత్సవం నిర్వహిస్తున్నట్లు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ సమన్వయకర్త డి.విజయ్కుమార్ తెలిపారు. పుస్తక మహోత్సవం విజయవాడలోని స్వరాజ్ మైదానం లేదా శాతవాహన కళాశాలలో నిర్వహిస్తామని వెల్లడించారు. జనవరి 1వ తేదీ సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తారన్నారు.

అమరావతి రైతుల న్యాయస్థానం నుండి దేవస్థానం మహా పాదయాత్ర దృశ్యాలు

ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అంటూ అమరావతి రైతులు తలపెట్టిన న్యాయస్థానం నుండి దేవస్థానం వరకు మహా పాదయాత్రలో 42రోజు కూడా పాల్గొన్న ఆవల రవి కిరణ్మ, ష్ణాయపాలెం గ్రామం రైతులు రైతు కూలీలు

● అమరావతి/చిత్తూరుజిల్లా: మహా పాదయాత్ర కు సంఘీభావం తెలిపిన సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా

● మహాపాదయాత్రలో పాల్గొన్నసిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య,

● రాష్ట్రానికి ఒకే రాజధాని ఉండాలి.. అది అమరావతే

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com